ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ముంబైలో సుమారు 29 వేల 4 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. ఏడు రాష్ట్రాల్లో 13 శాసన సభ నియోజకవర్గాల్లో జరిగిన ఉప ఎనికల్లో ఈ వేళ ఓట్ల లెక్కింపు జరుగుతోంది.
3. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రయోజనాలు అట్టడుగు స్థాయి వరకు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అధికారులను ఆదేశించారు.
4. వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్ లో మహిళల సింగిల్స్ ఫైనల్లో ఈరోజు బార్బరా క్రయికోవ, జాస్మిన్ పాలోని తలపడతారు.

**PM MUMBAI VISIT:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ముంబైలో పర్యటిస్తారు. 29 వేల 4 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. గోరేగావ్ లోని నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్ లో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సాయంత్రం మోదీ ఇండియన్ న్యూస్ సర్వీస్ సెక్రటేరియట్ ను సందర్శించి **INS** టవర్స్ ను ప్రారంభిస్తారు. 16 వేల 6 వందల కోట్ల రూపాయలతో చేపట్టే థానే బోరివల్లి టన్నెల్ ప్రాజెక్ట్ కు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ జంట ట్యూబ్ టన్నెల్ ను థానే బోరివల్లి మధ్యలో నిర్మిస్తారు. 11.8 కిలో మీటర్ల పొడవైన ఈ సొరంగ మార్గం వల్ల థానే నుంచి బోరివల్లి కి మధ్య 12 కిలో మీటర్ల దూరం తగ్గడంతో పాటు గంట ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. 6 వేల 3 వందల కోట్ల రూపాయలతో చేపట్టే గోరేగావ్ – ములుండ్ లింక్ రోడ్ ప్రాజెక్ట్ కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. చత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ స్టేషన్ లో కొత్తగా నిర్మించిన లోకమాన్య తిలక్ టెర్మినస్ కొత్త ప్లాట్ ఫారాలను మోదీ ప్రారంభిస్తారు.

NSD

**PM-BIMSTEC**: సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి BIMSTEC చోదక శక్తిగా పని చేయాలని, BIMSTEC

ప్రాంతంలో శాంతి, సమృద్ధి, శ్రేయస్సు కోసం భారతదేశం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. BIMSTEC సభ్య దేశాల విదేశాంగ మంత్రులు ఢిల్లీలో ప్రధానమంత్రిని కలుసుకున్నారు. వారితో మోదీ పలు అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిపారు. BIMSTEC దేశాల్లో అనుసంధానత, ఇంధనం, వాణిజ్యం, ఆరోగ్యం, వ్యవసాయం, వైజ్ఞానిక భద్రత మొదలైన విషయాల్లో ప్రాంతీయ సహకారం గురించి ఈ చర్చలు సాగాయి. పొరుగు దేశాలకు ప్రాధాన్యం, ప్రాచ్య దేశ విధానాలు, BIMSTEC ప్రాంతంలో భద్రత, అభివృద్ధి కోసం నిర్దేశించిన సాగర్ విజన్ గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. సెప్టెంబర్ లో థాయిలాండ్ లో జరగనున్న BIMSTEC శిఖరాగ్ర సదస్సుకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని నరేంద్రమోది హామీ ఇచ్చారు.

NSD

**COUNTING ASSEMBLY BY POLLS:**

ఏడు రాష్ట్రాల్లో 13 శాసనసభ నియోజకవర్గాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతోంది పంజాబ్ లోని జలంధర్ వెస్ట్ రిజర్వ్డ్ శాసనసభ నియోజకవర్గం లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి గెలుపొందినట్లు మొదటి ఫలితాన్ని వెల్లడించారు. 12 స్థానాల్లో ఆరు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది . పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ సమీప బిజెపి ప్రత్యర్థి శీతల్ అంగురాలను ఓడించారు. మోహిందర్ భగత్ కి 37,325 కోట్లు లభించాయి . హిమాచల్ ప్రదేశ్ లో డేరా నాలాగడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు ముందంజలో ఉండగా , హమీర్పూర్ శాసనసభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏడు రాష్ట్రాల్లో జరిగిన 13 శాసనసభ నియోజకవర్గాల ఉప ఎన్నికల ఫలితాలు నేడు వెలవడతాయి. పశ్చిమ బెంగాల్ లోని రాయ్ గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బగ్దా, మాణిక్ తాలా, హిమాచల్ ప్రదేశ్ లోని డెహ్రా, హమీర్ పూర్, నాలాగడ్, ఉత్తరాఖండ్ లోని బద్రీనాథ్, మంగ్లౌర్, బీహార్ లోని రుపౌలీ, మధ్యప్రదేశ్ లోని అమర్ వారా, తమిళనాడులోని విక్రావండీ, పంజాబ్ లోని జలందర్ వెస్ట్ శాసనసభ నియోజకవర్గాల్లో గత బుధవారం ఉప ఎన్నికలు జరిగాయి. నేడు కౌంటింగ్ జరుగుతుంది.

NSD

## AYUSHMAN BHARAT

ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన పథకాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నట నిన్న సమీక్షించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ని కూడా ఆయన ఉన్నతాధికారులతో నిన్న సమీక్షించారు న్యూఢిల్లీలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిర్దేశిత లక్ష్యాలను ఈ పథకాలు విజయవంతంగా నెరవేరుస్తున్నాయని

నడ్డా అనంతరం సోషల్ మీడియా పోస్టులో తెలియచేశారు. ఇంతవరకు 34 కోట్ల 70 లక్షల ఆయుష్మాన్ కార్డులు జారీ చేశారని ఏడు కోట్ల 35 లక్షల ఆసుపత్రి అడ్మిషన్లను ఈ పథకం ద్వారా కల్పించామని దీనివల్ల లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే వైద్య సేవలు ఉచితంగా అందాయని ఆయన చెప్పారు. అత్యంత దార్శనికత తో రూపొందించిన ఆయుష్మాన్ భారత్ పథకం ప్రయోజనాలు అవసరంలో ఉన్నవారికి సమాజంలో అట్టడుగు స్థాయికి చేరేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.
NSD

**ROBOCON INDIA 2024**: ప్రసార భారతి, ఐఐటి ఢిల్లీ ఉమ్మడిగా ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో డిడి రోబోకాన్ ఇండియా 2024 పేరిట రెండు రోజుల రోబోట్ కాంపిటిషన్ నిర్వహించనున్నాయి. దేశ వ్యాప్తంగా అనేక విశ్వ విద్యాలయాలు, విద్యా సంస్థలకు చెందిన 750 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. విజేతలు వియాత్నంలో జరిగే ఏషియా పసిఫిక్ బ్రాడ్ కాస్టింగ్ యూనియన్ 2024 అంతర్జాతీయ పోటీల్లో భారతజట్టు తరుపున పోటీ పడతారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచడం, సృజనాత్మక శక్తిని వెలికితీయడం, బృందంగా పని చేయడం అలవాటు చేసే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐఐటి ఢిల్లీ తెలిపింది. ఇంజనీరింగ్, రోబోటిక్స్ లో విద్యార్థులు తమ సత్తా చాటడానికి ఇది సరైన వేదిక అని అభిప్రాయపడింది. ఈ ప్రతిష్టాత్మక పోటీలు నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రసార భారతికి ఐఐటి ఢిల్లీ ధన్యవాదాలు తెలిపింది.

NSD

**REV: GOVT - MARITIME AND WATERWAYS**: రాష్ట్రాల సముద్ర జల మార్గాల రవాణా కమిటీల సమావేశాన్ని రేవులు నౌకాయాను జలమార్గాల మంత్రిత్వ శాఖ మంగళవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తుంది. రాష్ట్రాలు సముద్ర జల మార్గాల రవాణా ప్రణాళికల రూపం కల్పన సముద్ర రంగా విధానాలు క్రూజ్ పర్యాటకం పట్టణ జల రవాణా వ్యవస్థల గురించి ప్రధానంగా ఈ సదస్సులో చర్చిస్తారు సముద్ర జల మార్గాల రవాణాను దేశవ్యాప్తంగా సమగ్రంగా అభివృద్ధి చేసేలా చూసేందుకు ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది జల మార్గాల రవాణా రంగాన్ని సమీకృతం చేసి నిర్వహించేందుకు కల అవసరాన్ని గుర్తిస్తూ మంత్రిత్వ శాఖ రాష్ట్ర సముద్ర జల మార్గాల రవాణా కమిటీలను ఏర్పాటు చేసింది ప్రతి రాష్ట్రంలో అమల్లో ఉన్న వివిధ పథకాలను సమన్వయం చేసి ఈ ప్రాధికార కమిటీ చర్యలు తీసుకుంటుంది.
NSD

OM BIRLA:

లోక్సభ స్పీకర్ ఓం బిర్లా వివిధ దేశాల శాసనసభ అధికారులను నిన్న రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో కలుసుకున్నారు. తజికిస్తాన్, కజకిస్తాన్ , బెలారస్ , ఈజిప్ట్ , ఇస్తాన్ రాష్ట్రాల శాసనసభ అధిపతులు నిన్న లోక్సభ స్పీకర్ ను కలుసుకున్నారు . పదవ బ్రిక్స్ పార్లమెంటరీ వేదికలో పాల్గొంటున్న భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి లోక్సభ స్పీకర్ నేతృత్వం వహిస్తున్నారు. తజికిస్తాన్ నమోయందగాం శాసనసభ స్పీకర్ తో ద్వైపాక్షిక సమావేశం జరిపిన సందర్భంగా ఓం బిర్లా రెండు దేశాల మధ్య చారిత్రాత్మక సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని పార్లమెంటరీ మైత్రి బృందం ఏర్పాటు ద్వారా పార్లమెంటరీ సహకారాన్ని విస్తరించేందుకు వీటిని ఉపయోగించాలని అన్నారు.

NSD

**ANCIENT TEMPLES:**

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో దక్షిణ కాశ్మీర్లోని అనంతనాగ్ జిల్లాలో ఒక ప్రాచీన ఆలయాన్ని 34 సంవత్సరాల తర్వాత తిరిగి తెరుస్తున్నారు . 1990 సంవత్సరంలో కాశ్మీర్ లోయలో ప్రతికూల వాతావరణం కారణంగా ఈ ఆలయాన్ని మూసివేశారు. అయితే ఆ ప్రాంతాల్లో స్థానిక ముస్లిం జనాభా సహకారంతో ఈ ఆలయాన్ని తిరిగి తెరవనున్నారు . ఉమా భగవతి దేవి మూర్తి ప్రతిష్టతో పాటు ఆలయ ప్రాంగణంలో పంచముఖి హనుమాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్టించనున్నారు.

NSD

**CRICKET- INDIA VS ZIMBABWE**: 5 మ్యాచ్ ల టి20 సిరీస్ లో భాగంగా హరారేలో నేడు భారత్ - జింబాబ్వే తలపడతాయి. శుభ్ మన్ గిల్ కెప్టెన్సీలో భారత్ ఇప్పటికే 2-1తో ఆధిక్యంలో ఉంది. తొలి మ్యాచ్ లో 13 పరుగుల తేడాతో జింబాబ్వే విజయం సాధించినా, తర్వాత భారత్ పుంజుకుంది. రెండు వరుస మ్యాచుల్లో విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో 100 పరుగుల తేడాతో, మూడవ మ్యాచ్ లో 23 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. రెండు దేశాల మధ్య ఫైనల్ మ్యాచ్ హరారేలో రేపు జరగనుంది.

NSD

**MORN. TENNIS- WIMBLEDON**: వింబుల్డన్ పోటీల్లో భాగంగా లండన్ లో నేడు మహిళల సింగిల్స్

ఫైనల్లో జాస్మిన్ పాలోని, బార్బోరా క్రెజికోవా తలపడతారు. చెక్ రిపబ్లిక్ కు చెందిన 31వ సీడ్ క్రెజికోవా తొలిసారిగా వింబుల్డన్ ఫైనల్లో తలపడుతున్నారు. సెమీ ఫైనల్ లో ఆమె కజకిస్తాన్ కు చెందిన ఎలేనాను ఓడించి ఫైనల్ కు చేరుకున్నారు. ఇటలీకి చెందిన 7వ సీడ్ జాస్మిన్ క్రొయేషియాకు చెందిన డొన్నా వెకిక్ ను సెమీ ఫైనల్లో ఓడించి ఫైనల్ కు చేరుకున్నారు. మరోవైపు, పురుషుల సింగిల్స్ ఫైనల్లో సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ డిఫెడింగ్ చాంపియన్ కార్లోజ్ అల్కరాజ్ తో రేపు ఫైనల్ లో తలపడతారు.

NSD

## PM MUMBAI VISIT:

Prime Minister Narendra Modi will visit Mumbai, Maharashtra today. He will launch, dedicate to the nation and lay the foundation stone for multiple projects related to road, railways and ports sector worth more than 29 thousand 400 crore rupees at NESCO Exhibition Centre, Goregaon. In the evening, Mr Modi will visit the Indian News Service Secretariat to inaugurate the INS Towers. The Prime Minister will lay the foundation stone for Thane Borivali Tunnel Project worth 16 thousand 600 crore rupees. The Prime Minister will also lay the foundation stone for Tunnel work at Goregaon Mulund Link Road Project worth over 6300 crore rupees. He will further lay the foundation stone for Kalyan Yard Remodelling and Gati Shakti Multi Modal Cargo Terminal at Turbhe in Navi Mumbai. The Yard will help in the segregation of long distance and suburban traffic.

### COUNTING ASSEMBLY BY POLLS:

The first result of the by-elections has come from the state of punjab, the ruling Aam Aadmi Party has won the Jalandhar west reserved assembly constituency. The counting of votes in the remaning constituencies is underway in 12 assembly seats spread over six states. The AAP candidate Mohindar Bhagat won this seat by a margin of 37,325 votes. He defeated BJP candidate Sheetal Angural in the triangular contest. BJP polled 17,921 votes, while congress candidate remained third with 16,757 votes. In Himachal, according to the trends so far, Congress candidates are leading in Dehra and Nalagarh assembly constituencies, while BJP candidate is leading in Hamirpur assembly constituency. Voting was held on Wednesday for Raiganj, Ranaghat Dakshin, Bagda and Maniktala in West Bengal; Dehra, Hamirpur and Nalagarh in Himachal Pradesh and Badrinath and Manglaur in Uttarakhand; Rupauli in Bihar, Amarwara in Madhya Pradesh, Vikravandi in Tamil Nadu and Jalandhar West in Punjab. In Madhya Pradesh, Three-tier security arrangements have been made for counting of votes in Amarwara assembly constituency.

## JP NADDA

Health Minister JP Nadda yesterday reviewed the Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana, PMJAY and Ayushman Bharat Digital Mission, ABDM with senior

officials of the National Health Authority in New Delhi. In a social media post, Mr Nadda said these schemes are successfully fulfilling their intended purposes.He added that around 34.7 crore Ayushman cards have been issued, and around 7.35 crore hospital admissions have been facilitated under these initiatives amounting to more than one lakh crore rupees. Mr Nadda also directed the officials to ensure that the benefits of these visionary schemes reach the most needy and vulnerable sections of society.

**PKM DP-I 13.07.2024**

**DAY ROBOCON INDIA 2024**

The two-day Robot Competition DD-Robocon India 2024 is underway at Thyagaraj Stadium in New Delhi. Prasar Bharati and IIT Delhi is hosting the event and more than 750 students from over 45 colleges, institutions, and universities is participating in the event. During the competition, robots will face off each other to execute complex tasks within precise windows of time. The winning team from DD-Robocon will represent India at the international Asia-Pacific Broadcasting Union Robocon 2024, which will take place in Quang Ninh, Vietnam. DD-Robocon India is aimed to promote technical skill development, innovation, and teamwork among engineering students by providing visibility and recognition in the field of robotics. The competition is an esteemed platform for showcasing and advancing the students' engineering and robotics capabilities.

**<><>RAHISUDDIEN/PHONE/1244**

**REV: GOVT - MARITIME AND WATERWAYS**: The Ministry of Ports, Shipping, and

Waterways will host the State Maritime and Waterways Transport Committees meeting **on Tuesday** through video conferencing. The meeting will focus on the preparation of state-specific Maritime and Waterways Transport Master Plans, formulation of Maritime Sector Policies, Cruise Tourism and Urban Water Transportation. The Ministry said, the meeting aims to ensure comprehensive development of maritime and waterways transport across the country. Recognizing the need for a unified approach to manage and integrate the waterways transportation sector, the Ministry has established State Maritime and Waterways Transport Committees to coordinate various initiatives and schemes within each state.

Lok Sabha Speaker Om Birla met Presiding Officers of Legislatures of Tajikistan, Kazakhstan, Belarus, Egypt, and Uzbekistan at St Petersburg in Russia yesterday. The Lok Sabha Speaker is leading an Indian Parliamentary Delegation to the 10th BRICS Parliamentary Forum. In his bilateral meeting with Speaker of Majlisi Namoyandagon of Tajikistan, Zokir-Zoda Mahammad-Tohir Zohir, Mr Birla emphasized the deep historical and cultural ties between the two nations and the need to enhance parliamentary cooperation through the formation of a Parliamentary Friendship Group.

**<><><>**

In the Union Territory of Jammu and Kashmir, one of the ancient temples in south Kashmirs Anantnag district is being reopened after 34 years. It was closed in 1990 due to eruption of unfavourable conditions in the Kashmir Valley. However, with the active support of the local Muslim population of the area, the temple will reopen tomorrow. In addition to the installation of Goddess Uma Bhagwati, the idol of Panchmukhi Hanuman Ji will also be installed at Brari Aanghan in the temple premises. Uma Bhagwati temple at Brari Aanghan is an ancient shrine where devotees used to come in large numbers from different parts of the J&K.